janodaya
# జనోదయ
RNI No - APTEL/2022/81596
కరీంనగర్ బుధవారం 17.12. 2025 సంపుటి : 03 సంచిక : 16 పేజీలు : 08 వెల: రూ.5
Karimnagar Wednesday 17.12.2025 Volume:03 Issue 16 Pages 08 Cost 5/
తెలుగు దినపత్రిక

## ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు



8

# పెన్షనర్ల గోస పట్టదా?



- ఎన్నికల హామీలు గాలికేనా?
- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులేవి?
- ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు సతమతం..తనువులు చాలిస్తున్న వైనం
- నేడు పెన్షనర్స్‌డే..విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు గౌరవాన్ని చూపే దినం
- సీఎం సార్..జర పెన్షనర్ల సమస్యల పరిష్కారాన్ని పట్టించుకుంటరా?

9

- పెన్షనర్ల గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వానికి నిజమైన గౌరవం

డిసెంబర్ 17న జరుపుకునే పెన్షనర్స్‌డే, విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు గౌరవాన్ని చూపే దినం. తెలంగాణలో లక్షలాది ప్రభుత్వ పెన్షనర్లు రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక త్యాగాలు చేసి రాష్ట్ర సాధనకు వీరోచితంగా పోరాడారు.కానీ ఇటీవలి సంవత్సరాల్లో వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడం, ఆర్థిక ఇబ్బందులు అంటూ బకాయిలు పేరుకుపోవడం వంటి సమస్యలు పెన్షనర్లను తీవ్ర ఇక్కట్లలోకి నెట్టాయి.



## సింగరేణి సీఎండీగా ఐఏఎస్ కృష్ణ భాస్కర్



6

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమిం చారు. ప్రస్తుతం టీజీ జెన్ కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక కార్య దర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏ ఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను తదు పరి ఉత్తర్వులు వెలువడే వరకు సిం గరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగిం చనున్నారు.




8


## కామెరూన్‌పై కాసుల వర్షం

- కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్
- హైఎస్ట్ ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు

కామెరాన్ గ్రీన్ రూ.2కోట్ల బ్రేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. ప్రారంభంలో ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్‌కే సైతం వేలంలోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామెరాన్ గ్రీన్‌ను రూ.25.20కోట్ల కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించుకున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలిచాడు.

## ఉపాధి బిల్లుపై అట్టుడికిన పార్లమెంట్

- నిరసనల మధ్య జీ రామ్ జీ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- జాతిపితను అవమానించడంపై ప్రతిపక్ష పార్టీల ఆగ్రహం
- బాపూజీ ఫొటోలతో వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
- బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండ్



7

## చిల్లరగాళ్ల గురించి మాట్లాడను

- కాంగ్రెస్‌లో గ్రూపులపై మంత్రి సురేఖ సంచలన వ్యాఖ్యలు
- కొండా దంపతులను ఎదుర్కోలేకే వెనుకాల గోతులు

కాంగ్రెస్ పార్టీలో ఉన్న చిల్లరగాళ్ల గురించి మాట్లాడనని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



7

# సిర్పూర్ అడవుల్లో బయటపడ్డ మావోయిస్టుల స్థావరం



### 16 మంది అరెస్ట్

**ఆసిఫాబాద్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ) మండలంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పట్టుబడ్డారు. సోమవారం రాత్రి సిర్పూర్ అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారికి తారసపడిన 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోయిస్టులు వారి స్థావరాలను మారుస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ నిఘా విభాగం సమాచారం అందించడంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యూ) అడవుల్లో కూంబింగ్ నిర్వహించగా.. మావోయిస్టు స్థావరం కనిపెట్టారు. దీంతో చాకచక్యంగా వ్యవహరించి మావోయిస్టులను పట్టుకున్నారు. మొత్తం 16 మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు, 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో జిల్లా కమాండెంట్ సభ్యుల స్థాయి కేడర్‌లో నలుగురు ఉన్నట్లు సమాచారం. పట్టుపడ్డ వారిని డీజీపీ కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.

## మస్క్ సరికొత్త రికార్డు..

### 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఘనత



అమెరికన్ ట్రైకూన్, ప్రపంచ కుబేరుడు,టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందపపరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం.వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42% వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది.ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు.

### బీఆర్ఎస్‌ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం

# ఈ నెల 21కి వాయిదా

**హైదరాబాద్:** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్‌ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడు తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.



## తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టాం

### మంత్రి అజారుద్దీన్



**హైదరాబాద్, డిసెంబరు16 :** తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టామని తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా ఉమ్మిద్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామని.. ఇందుకోసం కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉమ్మిద్ పోర్టల్‌లో గత 10 రోజులుగా టెక్నికల్ ఎర్రర్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.వక్ఫ్ భూముల ఎన్‌రోల్‌మెంట్‌కు కొంత సమయం పడుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే రిజెక్ట్ అవుతాయని వివరించారు. మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 63,180 ఎకరాల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. వీటిలో 46 వేల ఎకరాల భూములు పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్పుకొచ్చారు. 16,700 ఎకరాల భూములు పోర్టల్‌లో ఎక్కించారని వెల్లడించారు మంత్రి అజారుద్దీన్. పోర్టల్‌లో భూముల వివరాలు నమోదు చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

### .. కిషన్‌రెడ్డి ఫైర్

**ఢిల్లీ, డిసెంబరు16 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి.కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.



# సింగరేణికి బొగ్గు గనులను కేటాయించకుంటే ఆందోళనలు చేపడతాం

**వాసిరెడ్డి సీతారామయ్య**

**గోదావరిఖని :** సింగరేణిలో యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా కృష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్ కో సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు. కార్మికులు, అధికారుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణికి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్‌లు చేసిన పోరాటాల స్ఫూర్తితో సింగరేణిలో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాల తీరు మారకుంటే సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యులతో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, ఆజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రంగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం-నల్లమలసాగర్ సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

ఢిల్లీ: పోలవరం – బనకచర్ల ( పోలవరం -నల్లమలసాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 కింద కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టీఎంసీల నీటినే కృష్ణా నదికి మళ్లించేందుకు అనుమతి ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 200 నుంచి 300 టీఎంసీల నీటిని తరలించేందుకు పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సీడబ్ల్యూసీ ఇన్-ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం చట్ట విరుద్ధమని పిటిషన్‌లో వివరించింది. ఈ ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందని.. దాంతో సాగు, తాగునీటి అవసరాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది



రాష్ట్ర ప్రజల మౌలిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని పేర్కొంది. అనుమతులు లేకుండా చేపడుతున్న డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పోలవరం-బనకచర్ల (పోలవరం-నల్లమలసాగర్) ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

# తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 16:**

బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన వంగ రామన్న గౌడ్ మంగళవారం తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. క్రీడా స్ఫూర్తి కలిగిన సర్పంచ్ వంగ రామన్న గౌడ్ క్రీడల అభివృద్ధికి పాటుపడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. వాలీబాల్ క్రీడాకారుడిగా సింగరేణి కోలిండియా పోటీల్లో రాణించిన వంగ రామన్న గౌడ్ భవిష్యత్తులోనూ ఈ ప్రాంతంలో క్రీడలకు పెద్దన్నగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిగా గెలుపొందినప్పటికీ కమ్యూనిస్టు భావాలున్న వ్యక్తిగా పేరు ఉన్న రామన్న గౌడ్ పేదల సమస్యలను స్వచ్ఛందంగా పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుండాలని కోరారు.

# ప్రజా శ్రేయస్సే ధ్యేయం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జనోదయ:గోదావరిఖని:**

రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణంలోని పలు డివిజన్లలో తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం



గా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచి నీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సే ధ్యేయమని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# ఇదే ఊపులో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు

## ఈ నెలాఖరులోగా మరో ఎన్నికల పండుగ ?

**జనోదయ:హైదరాబాద్:**

రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి పెరుగుతోంది. ఈ నెలాఖరులోపే ఎంపీటీసీ – జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయా..? అన్న ప్రశ్న ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు అధికార పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపినట్టుగా కనిపిస్తున్నాయి. అదే సమయంలో, ఈ ఫలితాలే ప్రభుత్వాన్ని మరింత దూకుడు నిర్ణయాల వైపు నడిపిస్తున్నాయా..? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఎన్నికల సంఘానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి ఇప్పటికే ఎన్నికల సంఘం (ఈసీ) తెలియజేసినట్టు సమాచారం. అవసరమైన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, నోటిఫికేషన్ జారీకి కూడా రంగం సిద్ధమైనట్టుగా తెలుస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కార్యకలాపాలు మళ్లీ వేగం పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ నెల చివరి వారంలో అత్యవసర కేబినెట్ సమావేశం నిర్వహించే అవకాశాలు బలంగా ఉన్నాయని అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశంలోనే ఎంపీటీసీ–జడ్పీటీసీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇక్కడ మరో కీలక ప్రశ్న ముందుకు వస్తోంది. మంత్రి వర్గ విస్తరణ తరువాతే ఎన్నికలకా..? లేకపోతే విస్తరణకు ముందే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందా..? అన్న అంశంపై కేబినెట్‌లో తీవ్ర చర్చ జరగనుందన్న టాక్ వినిపిస్తోంది. కేబినెట్‌లో ఇద్దరికి చోటు దక్కే అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో శాఖల చేర్పులు–మార్పులు కూడా జరిగే సూచనలు కనిపిసున్నాయి. ఈ పరిణామాలు అధికార పార్టీలో అంతర్గత సమీకరణలను మరింత బలపరిచే ప్రయత్నంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మంత్రి వర్గాన్ని సర్దుబాటు చేయడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్పష్టత తీసుకురావాలన్న ఆలోచన ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా, ఏప్రిల్ నెలలో మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రభుత్వం ప్రాథమికంగా ఆలోచనలు ప్రారంభించినట్టు సమాచారం. ఒకదాని తర్వాత ఒకటి ఎన్నికలు నిర్వహిస్తే, రాజకీయంగా అనుకూల వాతావరణాన్ని పూర్తిగా ఉపయోగించుకోవచ్చన్న లెక్కలే ఈ వ్యూహానికి కారణమని చెబుతున్నారు. మొత్తం మీద రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలైందా..? ప్రజాస్వామ్య పోరు మరో దశలోకి అడుగుపెట్టిందా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు సహజంగానే వినిపిస్తున్నాయి. అధికార–ప్రతిపక్ష వ్యూహాలకు ఇదే అసలైన పరీక్షగా మారనుందా..? గ్రామీణం నుంచి పట్టణం వరకూ రాజకీయ సమీకరణలు ఏ దిశగా మలుపు తిరుగుతాయో చూడాల్సి ఉంది. రాబోయే రోజులు రాష్ట్ర రాజకీయాలను ఏ మలుపు తిప్పుతాయో తెలియాలంటే, ఈ నెలాఖరు వరకూ వేచి చూడాల్సిందే.




## 100 సంవత్సరాల భూ సమస్య పరిష్కారానికి కృతజ్ఞతలు

**జనోదయ : చొప్పదండి ఆర్ సి:**

గర్షకుర్తి గ్రామ పరిధిలోని విజయనగర కాలనీలో గత 100 సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయనగర కాలనీ వాసులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడిపల్లి సత్యంని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే, ఈ భూ సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన ఎంఆర్ఓ అంబటి రజితని కూడా కాలనీ వాసులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగర కాలనీకి చెందిన బుధరపు శంకరయ్య, మిట్టపల్లి రాజేశం, అలువాల పెంటయ్య, వాసాల శంకరయ్య, దూస లక్ష్మణ్, మిట్టపల్లి కరుణాకర్, బుధరపు మల్లేశం, మిట్టపల్లి సత్తయ్య, మిట్టపల్లి సత్తయ్య దూస అనిల్, మిట్టపల్లి పరుశురాం, దూస మల్లేశం మిట్టపల్లి పరశురాం, అలువాల రమేష్, అలువాల నరేష్, బుధరపు రాజేశం, మిట్టపల్లి పరశురాం పాల్గొన్నారు.





## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనోదయ , గోదావరిఖని, డిసెంబర్ 16:**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం గోదావరిఖని మల్లకార్జున్ నగర్లో అగ్ని ప్రమాదంతో ఇల్లు కోల్పోయిన పట్టెం రాజేష్ – సుజాత కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని దగ్గరుండి పరిశీలించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, కష్ట సమయంలో మీకు నేను అండగా ఉంటాను, ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అలాగే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మానవత్వంతో స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 16:**

బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో మంగళవారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను తహసీల్దార్ లావుడియా కృష్ణ పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మట్టిని తరలించమని ట్రాక్టర్ యజమానుల నుండి జమానత్ పత్రాన్ని రాయించుకొని వదిలేశారు. ప్రభుత్వ భూముల్లో, అనుమతి లేని ప్రదేశాల్లో మట్టిని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేస్తామని తహసీల్దార్ లావుడియా కృష్ణ హెచ్చరించారు.





# నా వల్ల చెడ్డ పేరు వస్తే
# అర్ధ గంటలోనే రాజీనామా చేస్తా

### జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య సంచలన వ్యాఖ్యలు

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 16**

జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో మంగళ వారం డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారా యి. తనపై వస్తున్న విమర్శలపై ఘాటుగా స్పందించిన ఆయన, "నా వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే, ఒక్క నిమిషం కూడా ఆ పదవిలో ఉండను. అర్ధ గంటలోనే డీసీసీ పదవికి రాజీనామా చేస్తా," అంటూ స్పష్టమైన సిగ్నల్ ఇచ్చారు.ఇటీవలి పంచాయతీ ఎన్నికల నేప థ్యంలో కొందరు నేతలు, కార్యకర్తలు ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయగా, వాటిపై నందయ్య స్పందిస్తూ, "నేను చేసిన ప్రతి పని పార్టీ నెత్తిన గర్వంగా నిలవాలనే ఉద్దేశంతోనే చేస్తున్నా. వ్యక్తిగత ప్రయోజనాలకు గాని, కులం-వర్గాలకు అనుకూలంగా గాని ఒక్క అడుగు కూడా వేయలేదు," అన్నారు.తనపై ఎదురుగా విమర్శలు చేసే వాళ్లు, ప్రత్యక్షంగా తనతో మాట్లాడాలే తప్ప, వెనకటి మాటలు చెప్పడం అన్యాయమని అన్నారు. పార్టీ కోసం ఎంతైనా త్యాగానికి సిద్ధమన్న నందయ్య, తాను పదవిని ఆసక్తికోసం కాదు, బాధ్యతతో నిర్వహిస్తున్నానని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యల తో కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేగింది. నం దయ్య మాట్లాడిన తీరు, ఆయన రాజీనామా ప్రకటన, పార్టీ లోపల అనేక సంకేతాల్ని ఇస్తున్నట్టు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇదే సమయంలో పలువురు కాంగ్రెస్ నేతలు నందయ్యకు మద్దతు ప్రకటిస్తున్నారు. "అయన



న సేవలు మాకు అవసరం, అవసరమైన సమయంలో గళం విప్పే నాయకుడు," అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# దమ్ముంటే రాజీనామా చెయ్

### జగిత్యాల ఎమ్మెల్యేకు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి :**




జగిత్యాల ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ గట్టి కౌంటర్ ఇచ్చా రు. మంగళవారం కోరుట్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన డా. సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీ వ్రంగా ఖండించారు. తన తండ్రి విద్యా సాగర్ రావు రాజకీయాల్లోకి రాకముందే ఏ-క్లాస్ కాంట్రాక్టర్‌గా పేరు సంపాదించుకున్నా రని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కాంట్రా క్టర్ అయిన వ్యక్తి తాను కాదని ఎద్దేవా చేశా రు.జగిత్యాల మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పూ ర్తిచే యాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నీకెందుకు బాధ అని నిలదీశారు. జిల్లా మెడికల్ కాలేజీ అనేది ఒక్క వ్యక్తి సొత్తు కాదని, అది జిల్లా ప్రజలందరికీ చెందిందని స్పష్టం చేశారు. అక్కడ చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన విద్య అందాలన్న ఉద్దేశం తోనే తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని చె ప్పారు.నీ ఇన్ఫ్లు యెన్స్ వల్ల జగిత్యాలకు మెడికల్ కాలేజీ రాలేదని, నేషనల్ మెడి కల్ కౌన్సిల్ గైడ్‌లైన్స్ ప్రకారమే మెడికల్ కాలే జీలు మంజూరవుతా యన్న విషయం ఒక డాక్టర్ అయి ఉండి కూడా నీకు తెలి యదా అంటూ సూటిగా ప్రశ్నించారు. జగి త్యాల ఎమ్మెల్యే ఆరోగ్య చికిత్స కోసం హైదరా బాద్ వెళ్తే తప్పులేనప్పుడు, కోరుట్ల ప్రజలు జగి త్యాలకు వెళ్లడంలో తప్పే ముందని ప్రశ్నిం చారు.కోరుట్లలో 100 పడకల ఆసుపత్రి ప్రా రంభమై రెండేళ్లు పూర్తవుతున్నాయని, మెట్ప ల్లిలోని 30 పడకల ఆసుపత్రి 80 శాతం గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందని తెలిపా రు. అయినప్పటికీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆసుపత్రులకు అవ సరమైన స్టాఫ్ ను కేటాయించడం లేదని వి మర్శించారు. అభద్రతా భావంతో ఉన్న జగి త్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కనీస అవ గాహన లేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అసెం బ్లీకి వచ్చి మాట్లాడితే అన్ని విషయాలు తెలు స్తాయని, దొంగలాగా బయట తిరిగితే ఏం తెలుస్తుందని వ్యాఖ్యా నించారు. వ్యక్తిగత స్వలాభం కోసం జగిత్యా ల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి కాంగ్రెస్ కం డువా కప్పుకున్న ఎమ్మెల్యే దమ్ముంటే పదవికి రాజీనామా చేసి జగిత్యాల లో తనతో నేరుగా పోటీకి దిగాలని సవాల్ విసిరారు.సీఎంను నువ్వు కలిపిస్తానని చెప్పడం ఏంటని ప్రశ్ని స్తూ, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా అవసర మైతే తానే సీఎంను కలుస్తానని స్పష్టం చేశా రు. సన్నవడ్లకు బోనస్, కేసీఆర్ కిట్ ఎందు కు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్ర శ్నించాలని హితవు పలికారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేయకూడదని, జగిత్యాల ఎమ్మెల్యే తన తండ్రిపై మాట్లాడినా తాను మా త్రం వారి కుటుంబంపై ఎప్పటికీ మాట్లాడ నని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు మారు సాయి రెడ్డి, దారిశెట్టి రాజేష్,దశరథ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఫహీం, భాస్క ర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జనహిత ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల అందజేత



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 16:**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మంగళ వారం సభ్యులు బెల్లంపల్లి పట్టణంలోని బ్రా ంచి హై స్కూల్ విద్యార్థులకు 100 ప్లేట్లను అందజేశారు. ఆవుల సుచిత్ర శ్రీకాంత్ దం పతుల వివాహ దినోత్సవం సందర్భంగా వా రి సహకారంతో విద్యార్థులకు ప్లేట్లను అం దించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్, ఆవుల పద్మ శ్రీనివాస్, లింగంపల్లి రవికుమార్, తోటపల్లి మొండి, కాంపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు హను మాండ్ల రమాదేవి, ఆడే సురేందర్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందనాల రవి కుమార్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు



**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 16:**

తాండూర్ మండలం మాదారం 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన చందనాల రవికు మార్‌ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని మాదారం త్రీ ఇంక్లైన్ పంచాయితీకి చెందిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కోరుతూ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మండలానికి చెందిన ఒక నాయకుని ద్వారా కాంగ్రెస్ పార్టీలోకి రావ డానికి రవికుమార్ ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొంటున్నారు. కార్యకర్తలు, నాయకుల మాటను వినకుండా రవికుమార్‌ను కాం గ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటే బెల్లంపల్లి ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం తోపాటు గాంధీభవన్ ఎదుట ఆత్మాహుతికి కూడా వెనుకాడేది లేదని కార్యకర్తలు హెచ్చ రిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్య ర్థి పుట్ట శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి బెల్లం పల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కడారి రత్నాకర్ రావు, వార్డు సభ్యులు గొల్లపల్లి కమలాకర్, జాడి చంద్రకళ, పుల్లవేని సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్, మాజీ వార్డు సభ్యులు దొంతర వేణి రామచందర్, దర్శ నాల సంతోష్, కొండ గొర్ల అంజి, గొర్లపల్లి సురేష్, నరేష్, మీసాల అశోక్, సంతోష్ రెడ్డి, మడావి మాణిక్ రావు, షేర్ల సాయి, ఎనగందుల రాజు, జాడి వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.










# మా మంచి చెట్టు

## ➤ వలస కూలీల సేద తీరుస్తున్న వైనం



దర్పణం

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 16:**

తెలంగాణలోని మనుషులకే కాదు,ఆ ప్రాంతంలోని చెట్టు , చేమకి కూడా గొప్ప మనసుంటుందని హృదయాన్ని కదిలించే ఈ చిత్రం నిరూపించింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం అకెనపల్లి గ్రామంలోని ఓ చెట్టు నీడనే రోజంతా ఆధారంగా చేసుకొని పత్తి కూలీలు కుటుంబాలతో సేద తీరడం కొత్త ఆలోచనలకు రూపమైంది. చెట్టు నీడనే ఆ కుటుంబాలకు ప్రధాన ఆధారమైంది. ఎక్కడో దూరాన మహారాష్ట్రకు చెందిన వీరికి పక్కనున్న తెలంగాణ ప్రాంతమే బతుకుదెరువైంది. అన్నమో రామచంద్ర అంటూ తెలంగాణ పల్లెలకు మహారాష్ట్ర కూలీలు వలస బాట పట్టారు. కాయ కష్టం చేసే మహారాష్ట్ర కూలీలు, యువతకు ఉపాధిలో మన తెలంగాణ కొంగుబంగారమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లోని అన్ని మండలాల్లో వరితోపాటు పత్తి పంటకే రైతన్నలు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లో పత్తిని ప్రత్యామ్నాయ పంటగా వేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇదిలా ఉంటే ఆంధ్రా ప్రాంతానికి చెందిన మోతుబారి రైతులు ఈ రెండు జిల్లాల్లో పెద్ద ఎత్తున పత్తి సాగు చేపడుతున్నారు. పత్తి సాగు పెరగడంతో గ్రామాల్లో కూలీల సమస్య తయారైంది. ఈ క్రమంలో పత్తి ఏరే కూలీలు తెలంగాణ పల్లెల్లో దొరకని పరిస్థితి దాపురించింది.

### బతుకుదెరువుకే వలస బాట

బతుకుదెరువుకే మహారాష్ట్ర ప్రాంతంలోని కూలీలు తెలంగాణ పల్లెలకు వలస బాట పట్టారు. ఉపాధి అవకాశాలు ఉండడంతో కుటుంబాలతో సహా పల్లెలకు తరలివస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న డేరాలు వేసుకుని బతకీడుస్తున్నారు. ప్రతి పల్లెకు పది కుటుంబాలు పత్తి ఏరే పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. రెండు నెలల పాటు పత్తి పేరుతో ఉపాధి పొందేందుకు తెలంగాణకు తమ కుటుంబాలను తీసుకొని వచ్చామని మహారాష్ట్ర కూలీలు చెబుతున్నారు. తెలంగాణ మట్టిలో తిరుగుబాటుతనం, పౌరుషమే కాదు ప్రేమ, ఆదరణ, బడుగు జీవులకు బుక్కెడన్నం పెట్టి ఆదరించే కపటం లేని మనసుంటుందని చెప్పుకొచ్చారు. ఈ క్రెడిట్ తెలంగాణ పల్లెల్లోని మట్టి మనుషులకే దక్కుతుంది. తెల్ల బంగారం సాగుతో పక్క రాష్ట్రం కూలీలకు ఉపాధినిస్తున్న తెలంగాణ రైతన్నలకు హాట్సాఫ్ చెప్పాల్సిందే మరి.

> ❝ తెలంగాణలోని మనుషులకే కాదు,ఆ ప్రాంతంలోని చెట్టు , చేమకి కూడా గొప్ప మనసుంటుందని హృదయాన్ని కదిలించే ఈ చిత్రం నిరూపించింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం అకెనపల్లి గ్రామంలోని ఓ చెట్టు నీడనే రోజంతా ఆధారంగా చేసుకొని పత్తి కూలీలు కుటుంబాలతో సేద తీరడం కొత్త ఆలోచనలకు రూపమైంది. చెట్టు నీడనే ఆ కుటుంబాలకు ప్రధాన ఆధారమైంది. ❞

### ఉపాధి దొరుకుతుంది.. (విజయ్ పవార్)



ఉపాధి కోసమే తెలంగాణకు వచ్చాం. రెండు నెలలు ఇక్కడే ఉంటాం. మా కుటుంబాలు పత్తి ఏరడానికి గ్రామాల్లో ఉన్నాయి. ఇక్కడి రైతులు మంచోళ్ళు. పత్తి ఏరే కూలీలుగా కాకుండా కుటుంబ సభ్యుల చూసుకుంటున్నారు. మేము కూడా ఇక్కడ నమ్మకంతో పనిచేస్తున్నాం. కిలో పత్తి చేరితే రూ 10 వస్తుంది. రోజుకి క్వింటాల్ వరకి పత్తి సేకరిస్తాం.

### ఇక్కడే బాగుంది.. (అంకూస్ పవార్)



మాకు ఇక్కడే బాగుంది.మేమంతా మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నుండి ఇక్కడికి వచ్చాం. రోజు కుటుం బంతో సహ పత్తి ఏరుతూ ఉపాధి పొందుతున్నాం. అక్కడికంటే ఇక్కడే వ్యవ సాయ పరమైన ఉపాధి దొరుకుతుంది. మాకు ఉపాధి ఇచ్చి బువ్వ పెడుతున్న తెలంగాణ పల్లెలంటే ఎంతో అభిమానం.


# సింగరేణి కొత్త సీఎండీగా ఐఏఎస్ కృష్ణభాస్కర్

**జనోదయ,హైదరాబాద్ డిసెంబర్ 16:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కొత్తగా ఇన్‌చార్జి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు సింగరేణి సీఎండీగా విధులు నిర్వహించిన ఎన్.బలరామ్ డిప్యూటేషన్ కాలం పూర్తవడంతో ఆయన కేంద్ర సేవలకు తిరిగి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన సీఎండీ పదవికి తాత్కాలికంగా కృష్ణభాస్కర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర రెవెన్యూ సేవల నుంచి డిప్యూటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరామ్ సింగరేణిలో డైరెక్టర్‌గా, అనంతరం ఇన్‌చార్జి సీఎండీగా సుమారు ఆరు సంవత్సరాల పాటు సేవలందించారు. సాధారణంగా కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే అధికారుల డిప్యూటేషన్ కాలం ఐదేళ్ల వరకు మాత్రమే ఉండగా, బలరామ్ ఇప్పటికే అదనంగా కొనసాగిన నేపథ్యంలో మరోసారి గడువు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదు.బలరామ్ పదవీ విరమణ అనంతరం తెలంగాణకు చెందిన సీనియర్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారిని రెగ్యులర్ సీఎండీగా నియమించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తొలుత చర్చ జరిగినా, చివరకు తాత్కాలిక ఏర్పాటుగా ఇన్‌చార్జి సీఎండీనే నియమించడం గమనార్హం.




సింగరేణి భవిష్యత్ నిర్వహణ, కీలక నిర్ణయాలపై ప్రభుత్వం త్వరలో స్పష్టత ఇవ్వనుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



# ఉపాధి బిల్లుపై అట్టుడికిన పార్లమెంట్

- నిరసనల మధ్య జీ రామ్ జీ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- జాతిపితను అవమానించడంపై ప్రతిపక్ష పార్టీల ఆగ్రహం
- బాపూజీ ఫొటోలతో వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
- బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:**

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వీబీ–జీ రామ్ జీ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై విపక్ష సభ్యులు మంగళవారం పార్లమెంట్‌లో తీవ్ర నిరసన తెలిపారు. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానిస్తున్నదని ఆరోపిస్తూ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు డిమాండు చేశారు. ఎంజీనరేగా స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)(వీబీ–జీ రామ్ జీ) బిల్లును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెడుతూ మహాత్మా గాంధీని విశ్వసించడంతోపాటు ఆయన సిద్ధాంతాలను ప్రభుత్వం ఆచరిస్తున్నదని తెలిపారు. ప్రవేశ దశలోనే బిల్లుపై తీవ్ర వ్యతిరేకత ప్రకటించిన విపక్ష సభ్యులు పరిశీలన నిమిత్తం బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు విపక్ష ఎంపీలు బిల్లులో మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై అభ్యంతరం తెలిపారు. డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామాల్లో నివసించి అక్కడి పేదల సంక్షేమం కోసం పాటుపడ్డారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజుల పని కల్పించి వారిని ఆదుకున్న ఉదాత్తమైన బిల్లును(ఎంజీనరేగా)ను అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటి ప్రభుత్వం జాతి పితను అపహాస్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.ముసాయిదా చట్టం పట్ల తన తీవ్ర అభ్యంతరాన్ని ప్రకటించిన ప్రియాంక గాంధీ నరేగాను విప్లవాత్మక చట్టంగా అభివర్ణించారు. అప్పుడు ఆ చట్టాన్ని ఆమోదించినపుడు సభలోని సభ్యులందరూ ఆమోదం తెలిపారని ఆమె గుర్తు చేశారు. దేశంలోని నిరుపేదలకు 100 రోజుల ఉపాధి లభించిందని, కాని ప్రస్తుత బిల్లు పేదల ఉపాధి హక్కులను బలహీనపరుస్తున్నదని ఆమె ఆరోపించారు. ఇది రాజ్యాంగానికే వ్యతిరేకమని ఆమె తెలిపారు. నరేగా కింద చేపట్టిన పనులకు కేంద్రం 90 శాతం నిధులు అందచేసేలా చట్టం నిర్దేశించిందని, కాని ప్రస్తుత బిల్లు దాన్ని 60 శాతానికి తగ్గిస్తున్నదని ఆమె చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుందని, ప్రత్యేకంగా జీఎస్‌టీ పరిహారం కోసం ఎదురుచూసే రాష్ట్రాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపగలదని ఆమె అన్నారు.ప్రతిపాదిత కొత్త చట్టం ద్వారా పథకంపై కేంద్ర పెత్తనం పెరిగి బాధ్యత తగ్గిపోతుందని ఆమె చెప్పారు. అధికార పార్టీ ఎంపీలు చేసిన కొన్ని వ్యాఖ్యలపై ప్రియాంక స్పందిస్తూ మహాత్మా గాంధీ తమ కుటుంబానికి మాత్రమే చెందిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రతి కుటుంబానికీ చెందిన వ్యక్తని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని ఆమె ప్రతిపాదించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రతిపాదిత చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శ్రీరాముడి పేరును చెడగొట్టవద్దంటూ హితవు చెప్పే 1971 నాటి బాలీవుడ్ పాటను గుర్తు చేశారు. మహాత్మా గాంధీ ఫోటోలు పట్టుకుని కొందరు విపక్ష సభ్యులు వెల్‌లోకి ప్రవేశించారు.

మహాత్ముని విగ్రహం వద్ద నిరసన సభలోనుంచి వెలుప లకు వచ్చిన అనంతరం విపక్ష సభ్యులంతా కలసి పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో బిల్లుకు వ్యతిరే కంగా నిరసన తెలిపారు. కాంప్లెక్స్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రియాంక గాంధీతోపాటు సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, ఆర్‌ఎస్‌పీ ఎంపీ ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ తదితరులు నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ ని అవమానిస్తే దేశం సహించదు అంటూ వారు నినాదాలు చేశారు. చేతిలో మహాత్మా గాంధీ చిత్ర పటాలతో పార్లమెంట్ మకర్ ద్వార్ వద్దకు చేరుకున్న విపక్ష ఎంపీలు అక్కడ నుంచి ప్రేరణ స్థల్‌లో జాతి పిత విగ్రహం వద్దకు నడిచారు.దేశ స్వాతంత్ర్యోద్యమంలో అత్యంత కీలకమైన పాత్రను పోషించి జాతి ఆత్మను మేల్కొలిపిన మహాత్మా గాంధీని కేంద్ర ప్రభుత్వం అవమానిస్తున్నదని అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. కొత్తగా చేయడానికి ఏమీ లేకపోవడంతో ఎన్‌డీఏ ప్రభుత్వం పాత పథకాల పేర్లు మారుస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పథకాల పేర్లు మార్చడంలో మోదీ ప్రభుత్వం చూపుతున్న వ్యామోహాన్ని ప్రియాంక ఎండగట్టారు. మన జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకం పేరును కూడా మారుస్తారా అని ఆమె నిలదీశారు.

# చిల్లరగాళ్ల గురించి మాట్లాడను

**కాంగ్రెస్‌లో గ్రూపులపై మంత్రి సురేఖ సంచలన వ్యాఖ్యలు**

**కొండా దంపతులను ఎదుర్కోలేకే వెనుకాల గోతులు**



**కరీమాబాద్, డిసెంబర్ 16 :** కాంగ్రెస్ పార్టీలో ఉన్న చిల్లరగాళ్ల గురించి మాట్లాడనని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అదే డివిజన్‌లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ గుండేటి నరేందర్ కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ విషయమై మంత్రిని మీడియా ప్రశ్నించగా.. 'పార్టీలో కొందరు చిల్లరగాళ్లు ఉన్నారు.. వారి గురించి మాట్లాడను, మంత్రి హోదాలో వారిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసే స్థాయి కాదు, కొండా దంపతులను ఎదుర్కొనే దమ్ము లేక వెనుకాల గోతులు తీస్తున్నారు, ఆ గోతుల్లో వారే పడతారు, కొండా దంపతు లను ఢీకొట్టే స్థాయి స్వపక్షంలో గానీ, విపక్షంలో గానీ ఎవరికీ లేదు' అని మంత్రి పేర్కొన్నారు. కొంతకాలంగా కొండా దంపతులు.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ఏవైనా.. కొండా దంపతుల వర్గం, ఎమ్మెల్సీ బస్వరాజు వర్గాలుగా చేపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా మంత్రి సురేఖ పర్యటన, అదే డివిజన్‌లో ఎమ్మెల్సీ సారయ్య తేనేటి విందు అంశం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పార్టీ నాయకులపై చిల్లరగాళ్లంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.



కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు.

# బెదిరింపులకు భయపడొద్దు

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలది మితిమీరిన ప్రవర్తన | కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా**





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

**హైదరాబాద్,డిసెంబర్ 16:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ల అబ్బ సొత్తు కాదు.. వాళ్ల అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్ లో పెట్టండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్ లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడం లేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు.గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. "కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఇందు కోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?" అని ఎద్దేవా చేశారు.సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. "ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జీ జాన్సన్ నాయక్, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామెరాన్ గ్రీన్‌కు రికార్డు ధర

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తర్వాత ఐపీఎల్ వేలం మొదలు కాగా.. మొదట రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ వేలానికి వచ్చాడు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు అతన్ని దక్కించుకుంది. టీమిండియా మాజీ ఆటగాడు, పృథ్వీ షా వేలంలోకి రాగా.. ఫ్రాంచైజీలు అతన్ని పట్టించుకోలేదు. రూ.75లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి రాగా.. అతని వైపు ఆసక్తిని చూపించలేదు. ఆ తర్వాత రూ.కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన డెవాన్ కాన్వే‌ని సైతం పట్టించుకోకపోవడంతో అమ్ముడుపోలేదు. ఆ తర్వాత వేలానికి వచ్చిన కామెరాన్ గ్రీన్ రూ.2కోట్ల బ్రేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. ప్రారంభంలో ముంబ యి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు. ఆ తర్వాత కోల్ కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజ స్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13 కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్కే సైతం వేలం లోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామె రాన్ గ్రీన్‌ను రూ.25.20కోట్ల కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించు కున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలి చాడు. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగా డిగా రిషబ్ పంత్ నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27కోట్లకు దక్కించు కుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్ జట్టు రూ.26.75 కోట్లకు శ్రేయాస్ అయ్యర్‌ను కొనుగోలు చేసింది. తాజాగా కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల ధరతో మూడో స్థానంలో నిలిచాడు. అయితే, అత్యధిక ధర కు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఇది లా ఉండగా.. గ్రీన్ తర్వాత వేలంలోకి వచ్చిన ముం బయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌ను తీసుకు నేందుకు జట్లు ఆసక్తి చూపించకపోవడంతో అమ్ముడుపోలేదు.

## ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు..!



తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మార్చి 4న నిర్వహించనున్నట్లు పేర్కొంది. మార్చి 3న హెూలీ పండుగ రావడంతో పరీక్షల తేదీల్లో ఈ మార్పులు చేసినట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. మిగతా పరీక్షలన్నీ యథాతథంగా జరుగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. ప్రాక్టికల్ పరీక్షలు సైతం యథావిధిగా కొనసాగుతాయని చెప్పింది. ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 2న ప్రారంభమై 21 వరకు జరుగుతాయని.. ఇందులో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మార్పులను గమనించాలని కోరింది.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# పెన్షనర్ల గోస పట్టదా?



వేదిక

- ఎన్నికల హామీలు గాలికేనా?
- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులేవి?
- ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు సతమతం..తనువులు చాలిస్తున్న వైనం
- నేడు పెన్షనర్స్‌డే..విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు గౌరవాన్ని చూపే దినం
- సీఎం సార్..జర పెన్షనర్ల సమస్యల పరిష్కారాన్ని పట్టించుకుంటరా?
- పెన్షనర్ల గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వానికి నిజమైన గౌరవం

**డిసెంబర్ 17న జరుపుకునే పెన్షనర్స్ డే, విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు గౌరవాన్ని చూపే దినం. తెలంగాణలో లక్షలాది ప్రభుత్వ పెన్షనర్లు రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక త్యాగాలు చేసి రాష్ట్ర సాధనకు వీరోచితంగా పోరాడారు.కానీ ఇటీవలి సంవత్సరాల్లో వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడం, ఆర్థిక ఇబ్బందులు అంటూ బకాయిలు పేరుకుపోవడం వంటి సమస్యలు పెన్షనర్లను తీవ్ర ఇక్కట్లలోకి నెట్టాయి.**



డిసెంబర్ 17న జరుపుకునే పెన్షనర్స్ డే, విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు గౌరవాన్ని చూపే దినం. తెలంగాణలో లక్షలాది ప్రభుత్వ పెన్షనర్లు రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక త్యాగాలు చేసి రాష్ట్ర సాధనకు వీరోచితంగా పోరాడారు.కానీ ఇటీవలి సంవత్సరాల్లో వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడం, ఆర్థిక ఇబ్బందులు అంటూ బకాయిలు పేరుకుపోవడం వంటి సమస్యలు పెన్షనర్లను తీవ్ర ఇక్కట్లలోకి నెట్టాయి. తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల ప్రధాన సమస్యల్లో ముందున్నది రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యంగా చెల్లింపులు. ప్రభుత్వం గత 22 నెలలుగా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, అలవెన్సులు చెల్లించకపోవడంతో రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఇది ఆర్థిక ఇబ్బందులకు గురిచేసి, కొందరు పెన్షనర్ల మరణాలకు కూడా కారణమవుతోంది. పెన్షనర్స్ జేఏసీ నాయకులు ఈ బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి విరమణ ప్రయోజనాలు ఇవ్వకపో వడం మరో తీవ్ర సమస్య.రెండవది డియర్నెస్ అలవెన్స్ బకాయిలు. ఇటీవలి నెలల్లో వచ్చిన వార్తల్లో పెన్షనర్లకు ఐదు డీఏ/డీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. జూలైలో ప్రకటించాల్సిన డీఏ ఇప్పటవరకు రాలేదు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో పెన్షనర్ల జీవన ప్రమాణాలను దిగజార్చుతోంది. మూడవది వైద్య సదుపాయాలు –మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లుల ఆలస్యం. జూన్ నాటికి రూ.180 కోట్ల మెడికల్ బిల్లులు (2023 మార్చి నుంచి 2025 జూన్ వరకు) క్లియర్ చేశారు కానీ, ఇది మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి వచ్చిన బకాయిలే. పెన్షనర్ల సంఘాలు నెలకు రూ.800 కోట్లు విడుదల చేస్తామన్న హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదని, కేవలం రూ.180 కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపిస్తున్నారు. ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత చికిత్స, పెన్షనర్లకు నెలకు రూ.500 సహాయం వంటి డిమాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో ఇది మానవతా విషయంగా పరిగణించాలి వెంటనే ఈ సమస్య పై ముఖ్యమంత్రి స్పందన తెలపాలి.ఇటీవలి ప్రతిష్ఠంభనలు, సమావేశాలు పెన్షనర్ల ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తున్నాయి. నవంబర్ 2025లో ఉద్యోగులు, పెన్షనర్లు సెక్రటేరియట్‌లో నిరసనలు చేశారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను కారణంగా చూపుతూ రిటైర్మెంట్ వయస్సు పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు వార్తలు విన వస్తున్నాయి ఇది పెన్షనర్లకు మరో దెబ్బ.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. కానీ రెండు సంవత్సరాల్లో గవర్నెన్స్ బ్రేక్‌డౌన్ అయింది. ప్రభుత్వ పెన్షనర్ల బకాయిలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్థిక శాఖ రూ.22 వేల కోట్ల భారం అంచనా వేస్తోంది కానీ, బడ్జెట్ ప్రాధాన్యాలు రాజకీయ లబ్ధిపై ఎక్కువగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాంటి బకాయిలు వదిలిపెట్టింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు వస్తుందని ఆశించిన పెన్షనర్లు నిరాశలో ఉన్నారు.తెలంగాణ ఆర్థిక సంక్షోభం నిజమే కానీ ,రుణభారం, ఖర్చులు పెరగడం. కానీ పెన్షనర్లు సమాజంలో అత్యంత ముఖ్యమైన వర్గం. వారి హక్కులను కాలరాస్తే అది మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. ఇతర రాష్ట్రాలు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌కు తిరిగి వెళ్తుంటే, తెలంగాణ యూనిఫైడ్ స్కీమ్‌లు పరిష్కరించలేదు. ప్రభుత్వం చర్చలు, కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పెన్షనర్స్ డే సందర్భంగా ప్రభుత్వం తమ హామీలను గుర్తుచేసుకోవాలి. బకాయిలు త్వరగా క్లియర్ చేయడం, నగదు రహిత వైద్యం అమలు, డీఏలు విడుదల వంటి చర్యలు తీసుకోకపోతే నిరసనలు మరింత తీవ్రమవుతాయి. పెన్షనర్ల గౌరవం కాపాడటమే తెలంగాణ ప్రభుత్వానికే నిజమైన గౌరవం.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో బాయి బాట



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 16:**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పిలో బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్మికులు కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అనంతరం సిహెచ్పీ ఎస్ఈ (ఈ అండ్ ఎం) ఏ చంద్రమౌళితో సమస్యలపై చర్చించారు. అనంతరం యూనియన్ సిహెచ్పి పిట్ కార్యదర్శి శనిగారపు రాములు ఆధ్వర్యంలో ఏరియా ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారిగా సిహెచ్పి ఎస్ఈ ఏ చంద్రమౌళి నియమితులైన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై సత్యనారాయణ, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, సిహెచ్పి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సిహెచ్ మధు బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా మోహన్, నాయకులు కాంపెల్లి తిరుపతి, మంతెన గోపి, ఆర్ తిరుపతి, ఎస్కే ముస్తఫా, గోపతి శ్రీనివాస్, కాంపెల్లి నర్సయ్య, రాపోలు శ్రీనివాస్, పత్తి రాజిరెడ్డి, జాడి లలిత, జహీర్ బేగ్, బత్తుల మల్లేష్, సిహెచ్పి కార్మికులు పాల్గొన్నారు.

## ఎండపల్లి ఎన్నికల విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

### సిబ్బంది అవస్థలపై కలెక్టర్ చర్య

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి:**జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండలంలో ఎన్నికల విధులకు వెళ్లిన సిబ్బంది ఎదుర్కొన్న అవస్థలు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల విధుల్లో భాగంగా సిబ్బందికి మధ్యాహ్నం వండిన భోజనాన్నే రాత్రి కూడా అందించడం, నాణ్యత లేని ఆహారం కారణంగా పలువురు సిబ్బంది రాత్రి భోజనం చేయకుండానే ఉండిపోవడం తీవ్ర అసహనానికి దారితీసింది.భోజనం, వసతుల సమస్యపై ప్రశ్నించినప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు సిబ్బంది ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్పందించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించినందుకు ఎండపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్

**జనోదయ మందమర్రి డిసెంబర్ 16:**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. మండలంలో మొత్తం పది గ్రామ పంచాయతీలకు గాను ఒక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయినందున మిగిలిన 9 గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవికి ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. 9 గ్రామపంచాయతీలలో మొత్తం 37 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా, 165 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారని తెలిపారు. మండలంలో మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో బుధవారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక్కరు చొప్పున 10 మంది రిటర్నింగ్ అధికారులు, 180 మంది పోలింగ్ సిబ్బందితో పాటు అన్ని గ్రామ పంచాయతీలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వీరిని పర్యవేక్షించడం కొరకు మండలంలో మూడు జోనల్ అధికారులు సైతం అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలందరూ స్వేచ్ఛగా, శాంతియుతంగా పోలింగ్ జరగడం కొరకు సహకరించాలని కోరారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.





## జిల్లాలో 3వ విడత ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ:మంచిర్యాల:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4



స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## స్వేచ్ఛాయుత ఎన్నికలే పోలీసుల లక్ష్యం

### -మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్



**జనోదయ: జైపూర్ :** స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పని చేయాలని పోలీస్ సిబ్బందికి మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై మంగళవారం స్థానిక జిల్లా జోన్ పోలీస్ సిబ్బందికి జైపూర్ పిఎస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జోన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.